# ఊరూరా 'హరిత' సంబురం



కడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు



దస్తురాబాద్ : భూత్కూర్ లో మొక్కలను నాటుతున్న ఎంపీపీ సింగరి కిషన్, అధికారులు, నాయకులు

కడెం, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు, 28 గ్రామ పంచాయతీలు, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటగా, ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎంపీపీ అలెగ్జాండర్‌తో కలిసి మొక్కలు నాటారు. పెద్దబెల్లాల్‌లోని స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద అధికారులు, ప్రజాప్రతి నిధులు మొక్కలు నాటారు.

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

దస్తురాబాద్, జూన్ 19 : పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్ పేర్కొన్నారు. అన్ని గ్రామాలు, ప్రభుత్వ



ఖానాపూర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటుతున్న సీఐ నారాయణనాయక్

కార్యాలయాల్లో హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, ప్రజలు మొక్కలు నాటారు. వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ఎంపీటీసీ వెడ్మా మాన్కు, దుర్గం సునీతారాజలింగం, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంపీవో అనిల్ కుమార్, ఏపీవో రవి ప్రసాద్, ఏపీఎం గంగాధర్, ఆర్ఐలు గంగన్న, ప్రత్యేక అధికారులు నర్సయ్య, షైనాజ్ పర్వీన్,తిరుపతి, నర్సయ్య,పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, సబ్ ఇంజినీర్, టీఏలు వినోద్, గోవింద్, నాయకులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటాలి..**

ఖానాపూర్, జూన్ 19 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఖానాపూర్ సీఐ నారాయణనాయక్ పేర్కొన్నారు. ఖానాపూర్‌లోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఎస్ఐ శంకర్, సిబ్బంది సుధీర్, రాజేశ్వర్, ప్రసాద్ పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్ :మొక్కలు నాటుతున్న డీఎస్పీ నాగేందర్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు



ఇంద్రవెల్లి : అమరవీరుల స్తూపం వద్ద మొక్క నాటుతున్న ఎస్ఐ డీ సునీల్

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- **హరితోత్సవంలో డీఎస్పీ నాగేందర్**

ఉట్నూర్ రూరల్, జూన్ 19 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని డీఎస్పీ నాగేందర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బిర్సాయిపేట్ గ్రామంలో అటవీ అధికారుల అధ్వర్యంలో తెలంగాణ హరితోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేందర్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మట్లాడుతూ రానున్న తరానికి మంచి భవిష్యత్ ఉండాలంలే ప్రకృతిని కాపాడుకోవాలని పేర్కొన్నారు. మానవ మనుగడ మొత్తం ప్రకృతిపైనే ఆధారపడి ఉందన్నారు. బిర్సాయిపేట్ అటవీ రేంజ్ అధికారి గులాం మొయినొద్దీన్, ఎస్ఐ భరత్ సుమన్, సర్పంచ్, ఎంపీటీసీ లచ్చు, కార్యదర్శి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నాగాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ సునీల్ జాదవ్ అటవీ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, కార్యదర్శి కదం మనీషా, విజయ్, అధికారులు పాల్గొన్నారు.

**హరితహారంలో పాల్గొనాలి..**

ఉట్నూర్, జూన్19 : హరితహారంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకొని మొక్కలు నాటాలని ఐటీడీఏ ఏపీవో భీంరావు, డీడీ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో వేలాది చెట్లు పెంచిందన్నారు. దీని ద్వారా వాతావరణంలో చాలా మార్పులు జరిగాయన్నారు. ఐటీడీఏ ఏపీవో ఆత్రం భాస్కర్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, జేడీఎం నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.

**మొక్కలను రక్షించుకోవాలి**

ఇంద్రవెల్లి, జూన్19 : గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కనూ రక్షించుకోవాలని ఎంపీడీవో పుష్ప లత, ఎస్ఐ డీ సునీల్ పేర్కొన్నారు. మండలంలోని 28గ్రామ పంచాయతీల్లో అటవీ శాఖ, ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటే స్థలాల్లో ముగ్గులు వేసి అలంకరించారు. క్రీడా మైదానాలను వివిధ రంగులతో అలంకరించి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ రకాల మొక్కలు నాటారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, వైద్యులు శ్రీకాంత్, ఎఫ్ఆర్వో సంతోష్, ఎంపీవో సంతోష్‌కుమార్, ఇంద్రవెల్లి ఈవో సంజీవరావ్, సర్పంచ్‌లు కోరెంగా గాంధారి, రాథోడ్ శారద, పార్వతిబాయి, ఫాత్మాబాయి, కుడే కైలాస్, జాదవ్ లఖన్‌సింగ్, జాకేశ్వర్, తుంరం లక్ష్మణ్, ఎంపీటీసీలు జాదవ్ స్వర్ణలత, ఆశాబాయి, కుమ్రం జంగుబాయి, కోరెంగా సులోచనబాయి, కోవ రాజేశ్వర్, అధికారులు జాదవ్ శ్రీనివాస్, సంతోష్‌జైస్వాల్, గణేశ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్ : మొక్కను నాటుతున్న అధికారులు



మాట్లాడుతున్న డాక్టర్ కామేశ్వర్

## సాధారణ ప్రసవాలపై దృష్టి సారించండి

దస్తురాబాద్, జూన్ 19 : ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాల జరిగేలా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు కృషి చేయాలని పీహెచ్‌సీ ఇన్‌చార్జి కామేశ్వర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా రిపోర్టును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులను గుర్తించి, వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానలో అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్లు వచ్చినట్లు, త్వరలోనే పంపిణీ చేస్తా మని తెలిపారు. డాక్టర్ శివ కుమార్, హెచ్ఈవో వేణు గోపాల్, హెచ్‌వీ లలిత సిబ్బంది పాల్గొన్నారు.

## హరితహారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

దస్తురాబాద్,జూన్ 19 : హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీవో అనిల్ కుమార్ సూచించారు. దేవునిగూడెం,ఆకొండపేట గ్రామ పంచాయతీల్లో సోమవారం ఆయన పర్యటించారు. నర్సరీలు, పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను నాటి సంరక్షించాలని ఆదేశించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యదర్శులు దేవేందర్,రామకృష్ణ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్యా దినోత్సవంలో పాల్గొనాలి

దస్తురాబాద్, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్న విద్యా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంఈవో మధుసూదన్, ఎంపీవో అనిల్ కుమార్ కోరారు. విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, యూనిఫాంల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## పరామర్శ..

ఉట్నూర్ రూరల్, జూన్ 19 : హస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ మోహన్ సింగ్ ఇటీవల చేతికి గాయం కావడంతో సోమవారం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు పరామర్శించారు. శ్యాంపూర్‌లో కొద్ది రోజుల క్రితం రవళిక ఆత్మహత్య చేసుకోగా ఎంపీపీ వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, బీఆర్ఎస్ నాయకుడు జావ్వాద్ అన్సారీ ఉన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

ఇంద్రవెల్లి, జూన్ 19 : పిట్టబొంగురం గ్రామంలోని టీడబ్ల్యూపీఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలలో ఈ నెల 16వ తేదీన అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితహారంతోపాటు చిత్రలేఖనంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన సీహెచ్ పవిత్ర, సీహెచ్ దమ్ముబాయి, సంధ్యారాణి, నావ్యశ్రీకి సోమవారం హరితోత్సవంలో జిల్లా అధికారుల చేతుల వీదుగ సర్టిఫికెట్లతోపాటు బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రతిభ చూపిన ఆదివాసీ గిరిజన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులతోపాటు గ్రామస్తులు అభినందించారు.



సర్టిఫికెట్లతో విద్యార్థులు